నులిపురుగుల నివారణతో ఆరోగ్యం


తాడిమర్రి: పెద్దకోట్ల పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ


కనగానపల్లి మండలం తూంచర్లలో ..


గాండ్లపెంట: కస్తూరిబా గాంధీ పాఠశాలలో..

సాక్షిబృందం: ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. తాడిమర్రి మండలంలో తొలిరోజు 4,249 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు వైద్యాధికారి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. 91 శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. మిగిలిన వారికి ఈనెల 17న మాత్రలు వేస్తామని వివరించారు. కదిరి అర్బన్ పరిధిలోని చిన్నారులకు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, సీడీపీఓ రాధిక తదితరులు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పిల్లల కడుపులో పెరిగే చిన్నపాటి నులి పురుగులు అనారోగ్యానికి కారణమవుతాయని ఎన్‌పీకుంట ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. నులిపురుగుల నివారణతో విద్యార్థుల్లో రక్తహీనతను నివారించొచ్చని గాండ్లపెంట వైద్యాధికారి మహేశ్వరమారుతి తెలిపారు. కటారుపల్లి కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ తాతం జగన్మోహన్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. తనకల్లు మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్న 7,232 మందికి మాత్రలను పంపిణీ చేసినట్లు డాక్టర్ వెంకటరమణ, ఎంపీడీఓ పూల నరసింహులు, హెల్త్ సూపర్‌వైజర్ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ధర్మవరం పట్టణంలోని లింగశెట్టిపాళ్యం అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరిగింది. కౌన్సిలర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్యుడు జగదీష్ చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. తలుపుల మండల వ్యాప్తంగా 6,715 మందికి మాత్రలు అందజేసినట్లు వైద్యాధికారులు మున్వర్ బాష, సల్మా, ఎంపీపీ రఫినాయక్, తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు. తలుపుల కేజీబీవీ విద్యార్థినులకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని నల్లచెరువు ఎంపీపీ రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రలు అందజేశారు. నల్లమాడ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 8,994 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణకు మాత్రలు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ఘనేనాయక్ తెలిపారు. ఎంపీడీఓ కొండన్న, ఎంఈఓ వేమనారాయణ పాల్గొన్నారు. పుట్టపర్తి మండలం నిడిమామిడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ ఏవి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ రంగన్న ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని కనగానపలి ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేశారు.


నల్లచెరువులో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ప్రజాప్రతినిధులు


ధర్మవరం అర్బన్: పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం


పుట్టపర్తి అర్బన్: నిడిమామిడి ఉన్నత పాఠశాలలో..

క్లుప్తంగా

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి


మాట్లాడుతున్న 'దిశ డీఎస్పీ కేవీఎస్ వరప్రసాద్

ధర్మవరం రూరల్: చట్టవ్యతిరేక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని దిశ డీఎస్పీ కేవీఎస్ వరప్రసాద్ పట్టణ, రూరల్ పరిధిలోని మహిళా పోలీసులకు సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా ఎస్ఐ, సీఐలకు సమాచారం అందించాలన్నారు. డ్యూటీ చార్ట్‌లో ఉన్న విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. దిశ యాప్‌పై పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, యువతులకు అవగాహన కల్పించాలన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ బత్తుల వెంకటరమణ

తనకల్లు: స్థానిక రాచువారిపల్లిలోని మైదానంలో గురువారం వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల వెంకటరమణ ప్రారంభించారు. తనకల్లు అంబేడ్కర్ ఎలెవన్, ఈగల్ ఎలెవన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తనకల్లు అంబేడ్కర్ జట్టు 20 పరుగుల తేడాతో గెలుపొందింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆదినారాయణ, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

కదిరి అర్బన్: స్థానిక రెడ్స్, సేద్రి స్వచ్ఛంద సంస్థ సహకారంతో గురువారం కదిరి మండల రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హార్టికల్చర్ ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డి, రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానుజా, సేద్రీ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ పీరావలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతివృష్టి, అనావృష్టి కారణంగా ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులను ఆదుకునేందుకు 7 రకాల పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శేషూరెడ్డి



అమడగూరు: రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గండారెడ్డి శేషూరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల పాటు ఈయన పదవిలో ఉంటారు. ఈ సందర్భంగా శేషూరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించిన సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తోటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్ జిల్లా క్రికెట్ పోటీల్లో కదిరి క్రీడాకారులు

కదిరి అర్బన్: ఆంధ్ర క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో వెంకటగిరిలో జరుగుతున్న అండర్–16 అంతర్ జిల్లా బాలుర క్రికెట్, మంగళగిరిలో జరుగుతున్న అండర్–19 మహిళా అంతర జిల్లా క్రికెట్ పోటీలకు కదిరి క్రీడాకారులు ఎంపికయ్యారు. తరుణ్‌కుమార్, నిశ్చయ్, అర్షియా జట్లలో చోటు దక్కించుకున్నట్లు ఆర్డీటీ క్రికెట్ కోచ్ నజీర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిశ్చయ్ కుడి చేతివాటం మీడియం పేసర్ కాగా తరుణ్ మిడిల్ ఆర్డర్స్ బ్యాట్స్‌మెన్, అర్షియా ఓపెనింగ్ బ్యాటర్‌గా విశేషంగా రాణిస్తోందని పేర్కొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం


బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం యూటీఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సీనియర్ నాయకుల స్ఫూర్తితో యూటీఎఫ్ మరింత బలంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జోన్ నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, హరికృష్ణ, రామంజినేయులు, హరిశంకర్, బిల్లే రామంజినేయులు, గోపాల్‌రెడ్డి, బాలగొండ్ల శివయ్య, నాగేంద్రకుమార్, కుళ్లాయప్ప, ఆంజనేయులు పాల్గొన్నారు.

అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అధ్యాపకుల పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితశాస్త్రం, వాణిజ్యశాస్త్రం సబ్జెక్టులను తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో బోధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అధ్యాపకులకు గంటకు రూ.150 ప్రకారం నెలకు రూ.10 వేలు మించకుండా గౌరవవేతనం అందిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 16వ తేదీన నియామకాలు జరుగుతాయని తెలిపారు. మహిళా అభ్యర్థులు, పదవీ విరమణ పొందిన వారికి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు.

సీట్లను పారదర్శకంగా భర్తీ చేయాలి

పుట్టపర్తి అర్బన్: లేపాక్షి మహాత్మాజ్యోతిరావు పూలే పాఠశాలలోని మిగులు సీట్లను పారదర్శకంగా భర్తీ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. గురువారం డీఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రిన్సిపల్ కం కన్వీనర్‌గా ఉన్న ప్రసాద్ పాఠశాలలోని 5,6,7 తరగతుల అడ్మిషన్లలో అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, పెడపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

తలుపుల: మండల కేంద్రంలోని ఎర్రసానిపల్లికి చెందిన వెంకటరమణ గురువారం అక్రమంగా మద్యం తీసుకెళ్తుండగా అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అతడి నుంచి 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ గుర్రప్ప తెలిపారు. ఇతడిని పుట్టపర్తి మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరచగా ఈనెల 23 వరకూ రిమాండుకు పంపినట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి


ఆంజనేయులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

నల్లచెరువు: మండల పరిధిలోని ఇందుకూరిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆంజనేయులు (62) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆంజనేయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రయణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సింగల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, నాయకులు వై.రమణారెడ్డి, చిన్నపరెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

నల్లచెరువు: మండల పరిధిలోని పూలకుంటపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగముని అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి గురువారం కదిరి పట్టణంలోని నాగిరెడ్డిపల్లిలోని తన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న సర్పంచులు

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సహకారంతో గ్రామాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని సర్పంచులు పేర్కొన్నారు. గురువారం స్థానిక షాదీ మహల్‌లో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రజనీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి జెడ్పీటీసీ ఎస్.రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగనన్న పక్కాగృహాల నిర్మాణం, ఓటరు జాబితా సవరణ, భూ పంపిణీ, గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పక్కాగృహాల నిర్మాణం, భూ పంపిణీ తదితర పథకాలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, సర్పంచులు కుళ్లాయప్ప, ప్రసాద్, బొజ్జేనాయక్, ఆనంద్‌నాయక్, లింగమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.రాంమోహన్‌రెడ్డి, కె.రవిచంద్రారెడ్డి, ముక్తాపురం రమణారెడ్డి, నాగరాజునాయుడు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

స్నేహితుల దాడిలో ముగ్గురికి గాయాలు


దాడిలో గాయపడ్డ వ్యక్తులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని గీతానగర్‌లో గురువారం కలాం అతని స్నేహితులు ముగ్గురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని గీతానగర్‌లో కలాం, దుర్గయ్య ఇద్దరు ద్విచక్రవాహనం తగిలించుకునే క్రమంలో బుధవారం గొడవపడ్డారు. ఇది మనసులో పెట్టుకున్న కలాం.. గురువారం గీతానగర్‌లో ఉన్న దుర్గయ్య, అతడి స్నేహితుడు చిన్నికృష్ణపై స్నేహితులతో కలసి దాడి చేశాడు. అడ్డు వచ్చిన దుర్గయ్య స్నేహితుడు ప్రకాష్‌ను కూడా చితకబాదారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నికృష్ణకు చేయి విరగడంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రుచికరమైన భోజనం అందించాలి

అమడగూరు: పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్దతో రుచికరమైన భోజనం అందుతోందని తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప పేర్కొన్నారు. గురువారం వారు చినగానిపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న గోరుముద్దతో విద్యార్థులకు మంచి పౌష్టికాహారం, ప్రొటీన్లు లభిస్తాయన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లింస్తుందన్నారు.

పీర్లచావిడికి విరాళం అందజేత

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న పీర్ల చావిడికి 28వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ సరితాల బాషా గురువారం రూ.30 వేలు విరాళంగా అందజేశారు. అనంతరం పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నల్లమాడలో మొక్క నాటుతున్న ఎంఈఓ వేమనారాయణ, ఉపాధ్యాయులు


పుట్టపర్తి: శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

అమరవీరుల సేవలు ఆదర్శం

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో గురువారం నా భూమి–నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. పలుచోట్ల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటారు.

– సాక్షిబృందం:

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

● ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

కదిరి టౌన్: పట్టణంలోని 27వ సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఇరానీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో సచివాలయ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిందన్నారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని తెలిపారు. అదే రీతిలో ఎం.బుక్ రికార్డు చేసి బిల్లులు అప్లోడ్ చేయాలని సూచించారు. ఏ ఒక్క కాంట్రాక్టర్ కుడా నా బిల్లు పెట్టలేదని తమ దృష్టికి రానివ్వకుండా చూసుకోవాలన్నారు. మున్సిపాలిటీకి రావాల్సిన పన్నులను వసూలు చేసి రెవెన్యూ పెంచాలన్నారు. ఆగస్టు 20వ తేదీ నుంచి ఇప్పటికే పూర్తి కాబడిన పనులను వార్డులోకి వెళ్లి పరిశీలిస్తామన్నారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

గాండ్లపెంట: మండల పరిధిలోని సోమయాజులపల్లి సచివాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. కేవలం ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఒక్కరే హాజరయ్యారు. ఆ తర్వాత డిజిటల్ అసిస్టెంట్, ఏఎన్ఎం విధులకు వచ్చారు. గ్రామ కార్యదర్శి, వ్యవసాయ సహయకులు, సంక్షేమ కార్యదర్శి సెలవులో ఉన్నారని, మహిళా సంక్షేమ కార్యదర్శి బదిలీపై వెళ్లారని ఇంజినీరింగ్ అసిస్టెంట్ అపర్ణ ఎమ్మెల్యేకు తెలిపారు. వీఆర్వో, గ్రామ సర్వేయర్ క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. విధుల్లో అలసత్వం వీడాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సకాలంలో విధులకు హాజరు కాక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు గ్రామస్తులు గ్రామ సచివాలయ కార్యదర్శి, డీఏపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన రికార్డులను పక్కాగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, మాజీ సర్పంచ్ హుస్సేన్‌పీరా, స్థానిక నాయకులు రామాంజులరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

నేడు 'వైఎస్సార్ సున్నా వడ్డీ'పై వీడియో కాన్ఫరెన్స్

బత్తలపల్లి: మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో విడత నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేయనున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం బటన్ నొక్కి లబ్ధిదారుల అకౌంట్లో నిధులను జమ చేస్తారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఏపీఎం సుదర్శన్ రాజు తెలిపారు. కార్యక్రమానికి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ ఎంపిక

కదిరి టౌన్: పట్టణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఆ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి తిరుపాల్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా జగన్మోహన్, అధ్యక్షుడిగా జనార్దన్, కార్యదర్శిగా బాలకృష్ణ, కోశాధికారిగా సూరి, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, రాజు, సుమతి, పీఎం.రామాంజులు, సహాయ కార్యదర్శులుగా నరసింహమూర్తి, రాజేష్, చిన్నక్రిష్ణ, చంద్రప్ప, కమిటీ సభ్యులుగా 9 మందిని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈనెల 17వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

ముగిసిన నామినేషన్ల స్వీకరణ


గాండ్లపెంట: బనాన్‌చెరువుపల్లి 9వ వార్డుకు నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

నల్లచెరువు: మండల పరిధిలోని మద్దిమడుగు, పి.కొత్తపల్లి గ్రామాల్లో 3, 10వ వార్డు స్థానాలకు గురువారం నామినేషన్లు దాఖలయ్యాయి. మద్దిమడుగు పంచాయతీలోని మూడవ వార్డుకు లక్ష్మీదేవి, పి.కొత్తపల్లి పంచాయతీలోని 10వ వార్డుకు సాకత్, వాసుదేవ నామినేషన్లు వేశారు.

తలుపుల: మండలంలోని ఉడమలకుర్తి పంచాయతీలోని 4వ వార్డు స్థానానికి 3 నామినేషన్లు వచ్చినట్లు ఆర్‌ఓ శకుంతల గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

గాండ్లపెంట: మలమీదపల్లి పంచాయతీ బనాన్‌చెరువుపల్లి 9వ వార్డు సభ్యుడి ఉప ఎన్నికకు మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌ఓ సునీత గురువారం తెలిపారు. నామినేషన్ల దాఖలుకు చివరి తేది కావడంతో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుగా దుంగావత్ విజయ నామినేషన్ వేశారు. టీడీపీ మద్దతుదారులు సరస్వతి, లక్ష్మీదేవి కూడా నామినేషన్లు వేశారు. ఈనెల 11న నామినేషన్లు పరిశీలన, 14న నామినేషన్ల ఉపసంహరణ, ఈనెల 19న పోలింగ్ జరుగుతుందని ఆర్‌ఓ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రవీంద్రారెడ్డి, ప్రతాపరెడ్డి, చలపతి పాల్గొన్నారు.

బత్తలపల్లి: తంబాపురం పంచాయతీ పరిధిలోని 3వ వార్డుకు నారాయణమ్మ నామినేషన్ దాఖలు చేశారు. బత్తలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దివాకర్‌కు అందజేశారు. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం తుది జాబితాను ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

తనకల్లు: తవళం పంచాయతీలోని 6వ వార్డు సభ్యుడి ఉప ఎన్నికకు గురువారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి లలితమ్మ తెలిపారు.

వాటర్ ట్యాంక్ వితరణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చెలిమి వద్ద నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయానికి గురువారం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాత వంకదారి రామచంద్రగుప్త తన భార్య సుజాతమ్మ జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ అందజేశారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుంకు సుకుమార్, సభ్యులు డాక్టర్ బీవీ సుబ్బారావు, చాంద్‌బాషా, బీఆర్ రంగనాథ్, కోటేశ్వర రావు, బండి నాగేంద్ర, షీలా నాగేంద్ర, రమేష్‌బాబు, జయంతి వినోద్, జయరాం, ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ వద్ద చెలరేగిన మంటలు


కాలిపోయిన సిలిండర్

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం గోరంట్లపల్లిలో పెను ప్రమాదం తప్పింది. బాధిత మహిళ సావిత్రమ్మ తెలిపిన వివరాలు.. గురువారం తెల్లవారుజామున వంట చేసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగించగానే సిలిండర్ వద్ద మంటలు చలరేగాయి. భయపడిన సావిత్రమ్మ.. ఇంట్లో నుంచి గట్టిగా కేకలు వేస్తూ బయటకు రావండతో ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటనలో ఇంట్లో మంటలు చలరేగడంతో నిత్యావసర వస్తువులు, బట్టలు కాలిపోయాయి. అనంతరం పలువురు యువకులు మండుతున్న సిలిండర్ బయటకు తీసుకొచ్చి చాకచక్యంగా మంటలు ఆర్పేశారు. సిలిండర్‌కు ఉన్న రబ్బర్ డెబ్బ తినడంతో గ్యాస్ లీకై ప్రమాదం జరిగిందని పలువురు తెలిపారు. ఈ ప్రమాదంపై గ్యాస్ ఏజెన్సీ, అగ్నిమాపక సిబ్బందికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

అమడగూరు: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఓడిచెరువు ఎస్ఐ గోపి పేర్కొన్నారు. అమడగూరు మండలం, కొలిమిరాళ్లపల్లికి చెందిన ట్రాక్టర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తీసుకెళ్తుండటంతో తనకల్లు సెబ్ సీఐ సైదులు ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.